కర్నూలు | నంద్యాల

వార్త

22 అక్టోబరు, 2023 ఆదివారం పేజీలు 4


# పోలీసుల త్యాగాలు చిరస్మరణీయం

## పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**కర్నూలు, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం మన భాధ్యత , వారు చేసిన త్యాగాలు, సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సంధర్భంగా శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పేరడ్ మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీలు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి భాధ్యత అన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా అసాంఘిక శక్తులు ప్రబలినప్పుడు, ప్రజలకు భద్రత కల్పించడానికి మేము ఉన్నామనే భరోసా పోలీసుల ద్వారా ఏర్పడుతుందన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ... దేశ , రాష్ట్ర భద్రత, ప్రగతి కోసం పోలీసులు పగలనక, రేయనక విధి నిర్వహణలో ప్రాణాలను తృణప్రాయంగా భావించి ప్రజల శ్రేయస్సుకై ప్రాణాత్యాగం చేస్తున్నారు. ఒక సంవత్సర కాలంలో 01.09.2022 నుండి 31.08.2023 నాటికి దేశవ్యాప్తంగా 188 మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు. పోలీసుల సంక్షేమం, ఆరోగ్యం సంబంధించి జిల్లా పోలీసు



యంత్రాంగం తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. అనంతరం దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన 188 మంది పోలీసుల పేర్లను ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా చదివి వినిపించారు. అందరికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, 2 నిమిషాల పాటు మౌనం పాటించారు.

### లోకస్థితి కారిణీ..

# దుర్గ స్వరూపిణీ..

:-మహిషాసుర మర్ధని..అష్టభుజ ధారిని..

:-పాహిమాం..పాహిమాం.. శరణు..శరణు..

:-శక్తి పీఠాలలో కొలువైన అమ్మవారికి ప్రత్యేక పూజలు..

:-నేడు దుర్గాష్టమి..(మహాష్టమి)..



**కోసిగి, అక్టోబరు 21, ప్రభాతవార్త**

**"లోకస్థితి కారణీ శక్తి స్వరూపిణీ కనుక లేకుంటే శివుడైనా ఏమి చేయలేడని శివుని యొక్క శక్తి రూపమే 'దుర్గ' అని ఆదిశంకరాచార్యులు వారి అమృత వాక్కులలో పేర్కొన్నారు.. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి దేవి నవరాత్రులు జరుపుకుంటారు.. ఇందులో భాగంగా ఎనిమిదవ రోజు అంటే ఆశ్వయుజ అష్టమినాడు (ఆదివారం) దుర్గాష్టమి లేదా మహాష్టమి పర్వదినం..భాద్రపద మాసంలో వచ్చిన వినాయక చవితి మాదిరిగానే దుర్గాష్టమి నాడు విద్యార్థులు తమ పుస్తకాలను పూజల్లో ఉంచి ప్రార్థిస్తారు.. వృత్తి, ఉద్యోగాల్లో స్థిరపడిన వారు అస్త్ర పూజ చేస్తారు.. తమ వృత్తికి సంబంధించిన సామాగ్రిని, ముఖ్యమైన మూల పరికరాలను అమ్మవారి ఎదుట ఉంచి పూజలు చేస్తారు"..**

కొన్ని ప్రాంతాల వారు కాళీమాత నుదుటి నుండి దుర్గాదేవి ఉద్భవించిదని నమ్ముతారు.. కనకదుర్గమ్మకు కాళీమాతగా, చండీదేవిగా, రక్తబీజగా పూజిస్తారు.. మహాష్టమి నాడు 64 యోగినులను, దుర్గాదేవి రూపాలైన అష్ట నాయికలను అర్చిస్తారు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో 'బ్రాహ్మణి, మహేశ్వరి, కామేశ్వరి, వైష్ణవి, వరాహి, నార్సింగి, ఇంద్రాణి, చాముండి' అనే ఎనిమిది శక్తి రూపాలను కొలుస్తారు..

ఆదిపరాశక్తి అంటే స్త్రీ శక్తికి, వ్యక్తిత్వం. చూసేందుకు అమ్మవారు ఎనిమిది లేదా పది చేతులతో దర్శనమిస్తుంటుంది.. అందుకే ఆమెను అష్టభుజ లేదా దశ భుజధారిని అని అంటారు.. సింహాన్ని అధిరోహించిన దుర్గమ్మ పాదాల కింద మహిషాసురుడిని సంహరిస్తూ ఉగ్రరూపంలో కనిపిస్తుంటుంది.. శక్తి స్వరూపమైన అమ్మవారు దుర్గాష్టమి రోజున భక్తులచే పూజలు అందుకుంటుంది.. ప్రతి నెల శుక్ల పక్షం 8వ రోజున దుర్గాష్టమి జరుపుకుంటారు.. అయితే ఆశ్వయుజ మాసంలో వచ్చేదే అన్నిటికంటే ముఖ్యమైనది..

పెద్దలు తమ పిల్లలను పాఠశాలలో చేర్చే వయసు గనుక వచ్చినట్లైయితే పిల్లల తల్లిదండ్రులు ఇతర రోజుల కంటే దుర్గాష్టమి లేదా విజయదశమి రోజున విద్యాభ్యాసం చేయించడం ఉత్తమంగా భావిస్తారు.. ఈ రోజుల్లో గనుక చిన్నారుల చేత "ఓంకారం" రాయించి విద్యాభ్యాసం చేయిస్తే చదువు బాగా వస్తుందని విశ్వసిస్తారు..

ఇక వ్యాపారులు తమ దుకాణాలను లేదా సంస్థలను పూలతో అలంకరించుకుని దుర్గాదేవికి పూజ చేసుకుంటారు.. కొత్తగా వ్యాపారం ప్రారంభించేవారు దుర్గాష్టమి, విజయదశమి రోజుల్లో ఆరంభించడం శుభ సూచకంగా భావిస్తారు.. ముఖ్యంగా సినీ పరిశ్రమలోనూ ఈ నమ్మకం ఉంది.. ఈ రోజుల్లో అనేక సినిమాలను కూడా విడుదల చేస్తారు.. స్త్రీ, పురుషులనే తేడా లేకుండా అందరూ దుర్గాదేవిని పూజిస్తారు.. దుర్గాష్టమి రోజున ఉపవాసం ఉంటారు.. నవరాత్రులను పురస్కరించుకుని భక్తులు శక్తిపీఠాలను దర్శించుకుంటారు.. దుర్గాష్టమి, విజయదశమి విశేష పర్వదినాల్లో ప్రత్యేకంగా అమ్మవారి ఆలయాలకు వెళ్లి పూజలు చేయించుకుంటారు..

దుర్గాష్టమి రోజున ఆయుధాలకు, వాహనాలకు పూజ చేస్తారు.. దుర్గతులను(కష్టాలను) నివారించే మహాశక్తి స్వరూపిణి అమ్మవారు దుర్గాదేవి.. ఈ రూపంలో అమ్మవారు దుర్గముడు అనే రాక్షసుడిని సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయి..

పురాణాలను పరిశీలిస్తే:-

దేవతలు భండాసురుడనే రాక్షసుని బారి నుండి రక్షించుకునేందుకు ఆదిపరాశక్తి తప్ప వేరే మార్గం లేదని తలచి ఆ మహాశక్తి కోసం ఒక మహా యజ్ఞాన్ని నిర్వహించి ఆ యజ్ఞగుండలో వారి వారి శరీర భాగాలను ఖండించుకుని ఆహుతి అవుతారు... దీంతో ఆ జగన్మాత సంతసించి కోటి సూర్య కాంతులతో ప్రత్యక్షమై వారికి అభయమిచ్చి భండాసురున్ని సంహరించి వారి అభీష్టం నెరవేస్తుంది.. ఆ దేవి పాడ్యమి మొదలు నవమి వరకు ఒక్కోరోజు ఒక్కో రాక్షసున్ని వధించసాగింది.. ఆ ఆది పరాశక్తి నుండి ప్రకటితమైన వివిధ శక్తులు నవదుర్గలుగా శైలపుత్రి, బ్రహ్మచారిణి, చంద్రఘంట, కూష్మాండ, స్కందమాత, కాత్యాయని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిధాత్రి అను రూపాలతో ఆ దేవి ఆరాధనలు అందుకోసాగింది..

దుర్గాష్టమి రోజు ఏం చేయాలి:-

దుర్గాదేవికి నమస్కరం చేయడానికి భక్తులు ప్రతి నెల వ్రతాన్ని పాటిస్తారు.. అష్టమి తిధిలో స్త్రీ, పురుషులు ఇద్దరూ ఆ రోజు ఉపవాసం ఉంటారు.. బియ్యం, కాయధాన్యాలు, గోధుమలను ఏ రూపంలోనైనా ఉపవాసం రోజు మాత్రం భుజించకూడదు.. అందువల్ల ప్రజలు వ్రతం రోజు పండ్లు, పాలను ఆహారంగా తీసుకుంటారు.. అంతేకాకుండా ఆ రోజు వేకువజామునే నిద్రలేస్తారు.. అనంతరం ధ్యానం చేసి దుర్గాదేవిని ప్రార్థిస్తారు.. ఎల్లప్పుడు వెలుగుతూ ఉండే చమురు దీపాన్ని వెలిగిస్తారు.. దీన్ని అఖండ జ్యోతి అని పిలుస్తారు.. దేవత ఆశీర్వాదం కోసం అమ్మవారి కథ లేదా దుర్గా సప్తశతిని పఠిస్తూ ఆ రోజు గడుపుతారు,,కొంతమంది చిన్నారులు కూడా అమ్మ వారికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పూజను కుమారీ పూజ అని అంటారు.. ఈ శక్తి కనుక లేకుంటే శివుడైనా ఏమి చేయలేడని శివుని యొక్క శక్తి రూపమే 'దుర్గ' అని ఆదిశంకరాచార్యులు పేర్కొన్నారు..ఈ అమ్మవారు రాత్రి రూపం గలదని, పరమేశ్వరుడు పగలు రూపం కలవాడని ఈ దేవిని రాత్రి సమయాల్లో అర్చిస్తే సర్వపాపాలు నాశనమవుతాయని సమస్త కోరికలు సిద్దిస్తాయని మత్స్య పురాణం మనకు తెలియచేస్తోంది.. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అందరూ దుర్గాదేవిని అర్చిస్తారు.. దుర్గాష్టమి రోజున ఉపవాసం ఉంటారు.. నవరాత్రులను పురస్కరించుకుని భక్తులు శక్తి పీఠాలను దర్శించుకుంటారు.

2లో

### యావత్ ప్రపంచం నిద్రించినా..

# మేల్కొని కాపాడేది పోలీస్ వ్యవస్థ ఒక్కటే

- పరిపాలన వ్యవస్థలో నంద్యాల జిల్లాది అత్యుత్తమ స్థానం
- పోలీస్ వారి కుటుంబాల వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది



2లో

**నంద్యాల, అక్టోబరు 21,ప్రభాతవార్త ప్రతినిధిః** యావత్ ప్రపంచం నిద్రపోయినా ప్రజలను కాపాడుకోవడానికి మేల్కొనే ఉండి రక్షించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ ఒక్కటేనని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. శనివారం నంద్యాల పట్టణంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ అమరవీరు సంస్మరణ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎప్పీ రఘువీర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, నందికోట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు హాబిబుల్లా, జలవనరుల ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిల్ చైర్మన్ మాబున్నిసా తదితరులు కార్యక్రమంలో పాల్గొని పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా రాష్ట్ర మంత్రి బుగ్గన మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకోవాలన్నారు. సమాజమే సొంత కుటుంబంగా భావించి తమ కుటుంబాలను పక్కనపెట్టి నిర్విరామంగా పనిచేసే వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిపాలనలో కీలకభాగమైన సామాన్య ధన, మాన ప్రాణ రక్షణలో పోలీసులదే ముఖ్యభూమిక అన్నారు. విధులు నిర్వర్థించే పోలీసులతో సమానంగా వారి కుటుంబాన్ని



నడిపించే సభ్యుల భాగస్వామ్యం కూడ వెలకట్టలేనిది అన్నారు. శాంతిభద్రతలకు సంబంధించిన అంశంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఆగ్రభాగాన ఉందన్న విషయం తాను సదరం కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొనడం వల్ల మరింత అర్థమయిందన్నారు. దేశవ్యాప్తంగా ఈసంవత్సరం తీవ్రవాదం, అసాంఘీకశక్తుల నుండి ప్రజల ప్రాణాలు కాపాడే తరుణంలో విధులను నిర్విర్థిస్తు 188 మంది పోలీసులు తమ ప్రాణాలు కోల్పోయారు. జిల్లాకు చెందిన కానిస్టేబుల్ నరేంద్రనాథ్, హోంగార్డు రాజశేఖర్‌లు రౌడీమూకలను నిలువరించే ప్రయత్నంలో చనిపోవడం బాధకరం అన్నారు.వారి కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందించాల్సిన సహాయ కార్యక్రమాల్లో తనపూర్తిస్థాయి తోడ్పాటు ఉందని మంత్రి హామి ఇచ్చారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21 పోలీస్ అమరవీరుల దినోత్సవంగా పాటిస్తు ఘనంగా నివాళ్లు అర్పిస్తున్నామన్నారు.

# గజవాహనంపై దర్శనమిచ్చిన శ్రీస్వామిఅమ్మవార్లు



2లో

**కాళరాత్రి అలంకారంలో అమ్మవారు**

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్21,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న దసర మహోత్సవాల ఆరవరోజైన శనివారం నాడు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు,నవావరణార్చనలు,జపానుష్టానాలు,పారాయణలు,సూర్య నమస్కారములు,చండీహోమం, పంచాక్షరి,భ్రామరి,బాలా జపానుష్టానములు,చండీపారాయణ, చతుర్వేద పారాయణలు,కుమారి పూజలు జరిపించబడ్డాయి. అదే విధంగా రుద్రహోమం,రుద్రయాగాంగ జపములు,రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం జపములు,పారాయణలు,నవావరణార్చన, కుంకుమార్చన,చండీహోమం జరిపించబడ్డాయి.ఈక్రమంలోనే రాత్రి 9.00 గం నుండి కాళరాత్రిపూజ,అమ్మవారి ఆస్థానసేవ,సువాసినీ పూజలు జరిగాయి.

**కుమారి పూజ:-** దసరా మహోత్సవాలలో బాగంగా ప్రతిరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కుమారి పూజలో రెండు సంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు,పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరిగింది.కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.

**కాళరాత్రి అలంకారంలో అమ్మవారు:-** ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంత్రం శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని కాళరాత్రి స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.నవదుర్గలలో ఎడవ రూపమైన ఈ కాళరాత్రి దేవి నల్లటి దేహఛాయతో జుట్టు విరియబోసుకోని పెడబొబ్బ నవ్వులతో రౌద్రరూపము లో ఉంటుంది.ఈ దేవి చుతర్భుజాలను కలిగి ఉండి,కుడివైపున అభయ హస్తం,వరద ముద్రను,ఎడమవైపు ఖడ్గము, లోహకంటకాన్ని ధరించి ఉంటుంది.కాళరాత్రి స్వరూపం చూడటానికి రౌద్రముగా ఉన్నప్పటికి ఈమె ఎల్లప్పుడూ శుభ ఫలితాలనే ఇస్తుంది.అందుకే ఈమేను శుభంకరి అని కూడా పిలుస్తారు.దసర మహోత్సవాలల్లో ఏడవనాడు కాళరాత్రిదేవిని పూజించాలని చెప్పబడింది.కాళరాత్రిదేవి దుష్ట శక్తులను నాశనం చేస్తుంది. ఈదేవిని కేవలం స్మరించినంత మా త్రమే భూత,ప్రేత,పిశాచాదులు భయపడి పారిపోతాయని ఈ దేవిని ఆరాదించడం వలన భయాలనేవేవి ఉండవని,సర్వదా సాధకుడు భయదూరుడవుతాడని భక్తుల విశ్వాసం.

# వార్డులలో కనిపించని మహిళ పోలీసులు

: ఇళ్ళకే పరిమితమైన మహిళ పోలీసుల సేవలు

: పేరుకు మాత్రమే విధి నిర్వహణ

: దసరా సెలవులో స్కూలు తనిఖీ చేసిన మహిళ పోలీసు

: నిద్రమత్తు వీడని సచివాలయ అడ్మిన్‌లు, మున్సిపల్ అధికారులు

: సొంత వార్డులోనే విధి నిర్వహణ చేస్తున్న మహిళ పోలీసు



2లో

**ఆత్మకూరు అక్టోబర్21,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టానాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు సేవలు ప్రజలో కనిపించే విదంగా సేవలు అందించాలనే లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం ముందుకు వెళ్తొంటే పర్యవేక్షణ లోపంతో మున్సిపల్ అధికారులు, సచివాలయ అడ్మిన్‌లు నేటికి నిద్రమత్తు వీడడం లేదని చెప్పవచ్చు. పేరుకు మాత్రం విధి నిర్వహణ చేస్తున్నప్పటికి ఇళ్ళకే పరిమితమైన మహిళ పోలీసుల సేవల వైపు అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదనే విమర్శలు అధికమవుతున్నాయి. నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటిలో సచివాయాలలో పనిచేస్తున్న మహిళ పోలీసులు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై వార్డు ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సొంత వార్డులోనే విధి నిర్వహణ చేస్తున్న మహిళ పోలీసులపై ఎవరు స్పందించడం లేదనే ఆరోపణలు వెలువడుతున్నాయి.

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య



**నందవరం, అక్టోబరు 21,ప్రభాతవార్తః** పురుగుల మందు తాగి రైతు కురువ రాముడు అలియాస్ బతకన్న ఆత్మహత్య చేసుకున్న సంఘటన నందవరం మండలంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గురుజాల గ్రామానికి చెందిన కురువ నరసన్న కుమారుడు కురువ రాముడు (45) అప్పుల బాధలు తాళలేక తమ పొలం వద్ద పురుగుల మందు తాగి గురువారం ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు గమనించి బాధితున్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో హూటాహుటిన ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు జనరల్ అసుపత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి 7.30చికిత్స పొందుతూ మరణించారు. పోలీస్ సిబ్బంది మరణించిన స్థలానికి భార్య ఇచ్చిన స్టేట్‌మెంటు అధారంగా కేసు నమోదు చేశారన్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. మృతుని కుటుంబ సభ్యులు ప్రభుత్వం తమను ఆదుకోవాలని విన్నవించారు.

# చంద్రబాబు క్లీన్‌చీట్‌తో బయటకు వస్తారు - టీజి భరత్



**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 21,ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు క్లీన్ చీట్‌తో బయటకు వస్తారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజి భరత్ అన్నారు. శనివారం నగరంలోని జిల్లా పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన అర్ధనగ్న ప్రదర్శనలో టీజీ భరత్ పాల్గొన్నారు. చంద్రబాబుకు న్యాయం జరగాలని ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. అనంతరం టీజీ మాట్లాడుతూ ఎలాంటి అధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టారని తెలిపారు. చంద్రబాబుపై కేవలం అరోపణలు చేస్తున్నారని అధారాలు మాత్రం లేవన్నారు. 43 రోజులు కర్నూలులో తాము నిరసనలు చేస్తునే ఉన్నామన్నారు. సుప్రీంకోర్టులో ఆయనకు న్యాయం జరుగుతుందని అశిస్తున్నట్లు భరత్ తెలిపారు. క్లీన్‌చీట్‌తో చంద్రబాబు బయటకు వస్తారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు సత్రం రామకృష్ణుడు, యల్లప్ప, అబ్బాస్, జూటూరు రవి, శివరాజు, గున్నా మార్కు, తిమ్మోజి, సుంకన్న, రామాంజనేయులు, మోహన్, వెంకటేష్, ప్రభాకర్, రాజశేఖర్, యేసు, ఆజయ్, మణి ప్రకాష్, రాజశేఖర్‌రెడ్డి, అఖిల్ తిమ్మారెడ్డి, పాల్‌రాజు, చంద్రశేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డుకు

# దసరా సెలువుల

**కర్నూలు అర్బన్, అక్టోబరు 21,ప్రభాతవార్తః** కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ వారు దసరా పండుగ సందర్భంగా మార్కెట్ యార్డుకు వచ్చే రైతు సోదరులకు ఆదివారం నుండి మంగళవారం వరకు మూడు రోజులు పాటు మార్కెట్‌యార్డు బంద్ చేయడం జరిగిందని రైతు సోదరులు ఈవిషయం గమనించి తమ సరుకును మార్కెట్‌యార్డుకు తీసుకురావద్దని తెలియజేశారు. తిరిగి బుధవారం యధావిధిగా రైతులు తమ సరుకు మార్కెట్‌కు తెచ్చుకోవాల్సిందిగా మార్కెట్‌యార్డు కమిటీ అధికారులు తెలిపారు.

# టిక్కెట్లు ఉంటేనే స్వామివారి దర్శనం

- ఆదాయమే పరమవాదిగా ఆలయ అధికారులు - భక్తులకు ఉచిత దర్శనం కరువు



**మహానంది, అక్టోబరు 21,ప్రభాతవార్తః** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో ఉచిత దర్శనం కల్పించాల్సిన అధికారులు టిక్కెట్ ఉంటేనే దర్శనం అంటూ ఆలయ అధికారులు తెలపడంతో భక్తులు అవేదన వ్యక్తం చేశారు. స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులు క్యూలైన్లో సర్వదర్శనాన్ని నిలిపివేశారంటూ భక్తులు తెలిపారు. అయితే అదే సమయంలో రూ.20ల టిక్కెట్ తీసుకొని వచ్చిన భక్తులను లోపలికి పంపడంతో అక్కడ వివాదం మొదలయింది. ఒకే కుటుంబంలోని వ్యక్తులు టిక్కెట్ తీసుకొని కొందరు. ఉచిత దర్శనానికి కొందరు వెళ్లడంతో ఆలయ సిబ్బంది నిర్వాహకం బయటపడింది. టిక్కెట్ తీసుకున్న భక్తులను ఆలయంలోకి అనుమతించారు. ఉచిత దర్శనం భక్తులను క్యూలైన్లో నిలుపుదల చేయడంతో భక్తులు అవేదన వ్యక్తం చేశారు. డబ్బున్నవాడికే దర్శనమా అంటూ భక్తులు ప్రశ్నించారు. ఈరకంగా వ్యవహారించేదానికంటే బయట అడుక్కోవాలంటు భక్తులు ఘాటుగా విమర్శించారు. ఇటీవల మహానంది క్షేత్రం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఆలయ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి సాధారణ భక్తులకు దర్శనం కల్పించడంలో ఆలయ ఈఓ విఫలమయినట్లు తెలుసో _ంది. ఆలయ అభివృద్ధితో పాటు సామాన్య భక్తులకు సర్వదర్శనం కల్పించడంలో చొరవ తీసుకుంటే మరింత ఆలయం అభివృద్ధి వైపు నడిపించాలని మనం అశిద్దాం ఏది ఏమైనప్పటికి సాధారణ భక్తులకు ఎంతో దూరం నుండి వ్యయప్రయాలతో వచ్చు భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలని ఆలయానికి వచ్చిన పలువురు భక్తులు కోరుతున్నారు.

# జగనన్న భూ సర్వేలో.... మాయజాలం

-పట్టాభూములను ఇనాం భూములుగా మార్పు

-రైతుల భూముల అన్‌లైన్‌లో ఇష్టానుసారంగా నమోదు

-గోడు వినివాడు లేక లబోదిబోమంటున్న రైతులు

-తహాశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల పడిగాలు

**బండిఆత్మకూరు, అక్టోబరు 21,ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలోని యర్రగుంట్ల, పరమటూరు, పెద్దదేవులాపురం, కాకనూరు, పార్నపల్లె, ఏ కోడూరు, బి కోడూరు గ్రామాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు పథకం అబాసుపాలవుతుంది. తర తరాలుగా ఉన్న పొలాన్ని అధికారులు తక్కువగా అన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో ఇప్పటికే తమ పొలాన్ని బ్యాంకులో తాకట్టుపెట్టి తీసుకున్న పంట రుణాలను వెంటనే చెల్లించాలని బ్యాంకులు వత్తిడి చేస్తున్నాయి. రుణం తీసుకున్న సమయంలో ఉన్న పొలం కంటే అన్‌లైన్‌లో తక్కువగా ఉందని బ్యాంకులో రుణం చెల్లించాలని వత్తిడి చేస్తున్నారు. మండలంలో యర్రగుంట్ల, పరమటూరు, పెద్దదేవులాపురం గ్రామాల్లో జగనన్న భూ హక్క పథకం పట్టాదారు పాసుబుక్కులు రైతులకు అందజేశారు. ఈపట్టాదారు పాస్‌బుక్కులలో పట్టాదారు భూములను ఇనాం భూములుగా, మార్పుచేశారు. పట్టాదారు పాసు బుక్కులో పట్టాదారుని ఫోటో బదులు మరోవ్యక్తి ఫోటో పెట్టడంతో రైతులు అందోళన చెందుతున్నారు. సర్వేయర్లు తుతూమంత్రంగా జగనన్నభూ సర్వే ప్రక్రియ తుతూమంత్రంగా చేశారు. రైతులు అందోళన చెందుతున్నారు. 7 గ్రామాల్లో నిర్వహించిన సర్వేలో 80శాతం తప్పులు ఉన్నాయని ఎన్నిసార్లు తహాశీల్దార్ కార్యాలయం చుట్టు తిరిగినా తహాశీల్దార్, మండల సర్వేర్ పట్టించుకోవడం లేదన్నారు. తహాశీల్దార్ కారా్యలయం ఎదుట కొందరు రైతులు మాట్లాడుతూ జగనన్న భూ సర్వేతో మా బాధలు, భూ సమస్యలు తీరిపోతాయనుకుంటే రీసర్వేతో కష్టా లు మొదలయ్యాయన్నారు. రైతు నాగలక్ష్మమ్మ మాట్లాడుతూ పట్టా నం.130 సర్వేనం.59లో ఎకర పొలం నాకు ఉండేదని కానీ ఇప్పుడు జరిగిన భూ సర్వేలో 12 సెంట్లు భూమి ఉన్నట్లు నాకు పాసుబుక్కు ఇచ్చారని అవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులో పాసుబుక్కుపెట్టి పంటరుణం తీసుకున్నానని బ్యాంకువారు అన్‌లైన్‌లో మీ పొలం తక్కువగా ఉందని రుణం చెల్లించాలని వత్తిడి చేస్తున్నారని తెలిపారు. యర్రగుంట్ల గ్రామానికి చెందిన రైతులు నారాయణరెడ్డి, వెంకటేష్‌రెడ్డి, మనోహార్‌రెడ్డి, ఉశేన్‌బాష, శ్రీనివాసరెడ్డి, పరమటూరు రాజశేఖర్‌రెడ్డి, గతంలో భూమి కంటే జగనన్న భూ సర్వేలో అన్‌లైన్‌లో తక్కువగా ఉందని అవేదన వ్యక్తం చేశారు.



# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి : రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన



**నంద్యాల క్రైం, అక్టోబరు 21,ప్రభాతవార్త:** పోలీసు అమరవీరుల త్యాగరీతిని మరువలేనివి అని రాష్ట్ర ఆర్థికశాఖ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ రంఘువీర్‌రెడ్డి, నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి, నందికోట్కూర్ ఎమ్మెల్యే అర్థర్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం నంద్యాల జిల్లా పోలీస్ కేంద్రమైన అవరణలో అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీస్ అమరవీరులకు నివాళ్లు అర్పించారు. దేశ రక్షణ కోసం ఎందరో బలియాగం అయ్యారని దేశం, రాష్ట్ర భద్రత కోసం పగలనక, రేయి అనకా విధినిర్వహణలో ఉన్న పోలీసులు విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తమ ప్రాణాలు తృణపాయంగా పెట్టారని గుర్తుచేశారు. ఈత్యాగాలను సేవలను, స్మరించుకుంటూ సేవ యొక్క అర్థాన్ని పరమర్థాన్ని కొనియాడరు. 1959 అక్టోబరు 21న భారత్ చైనా సరిహద్దు లడకోలోని అర్ట్‌స్ప్రింగ్ వద్ద పహారాలో ఉన్నటువంటి 10 సిఆర్పీఎఫ్ జవాన్లపై చైన చొరబాటుదారులు దాడిచేశారని ధైర్యసహాసాలతో వారిపై దాడిచేస్తు చివరి రక్తపుబొట్టువరకు పోరాడి విరమణం పొందారని తెలిపారు. జిల్లా కలెక్టరు పోలీస్ అమరుల త్యాగాలు ఎందరికో ఆదర్శం కావాలని ప్రపంచమంతా నిద్రావస్థలో ఉంటే పోలీసులు మేల్కొని కాపాలకాస్తుంటారని శాంతిభద్రత పరిరక్షణ ప్రజల శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తుంటారని గుర్తుచేశారు. దేశం యొక్క బార్డర్‌లో అంతర్గతంగా ప్రతిక్షణం పోలీసులు మేల్కొని దేశభద్రతకు కాపల కాశారన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుందామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అంటే దేశ రక్షణ కోసం నిలబడేవాడని రాష్ట్రంలో అసాంఘీక కార్యకలాపాలపై అనుసరిస్తున్న విధానాలను దేశంలోని పొరుగు రాష్ట్రాలు, పొరుగు దేశాలకు తీసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మహిళ రక్షణ కోసం దిశయాప్ ఎంతో ప్రయోజనకరంగా ఉందని తెలిపారు. ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి, అర్థర్ మాట్లాడుతూ పోలీసులు దేశ సంరక్షణ కోసం బలియాగాలు అయ్యరని వారి మరణాలు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, మైనార్టీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుడు హబిబుల్లా, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పీలు రంగముని మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేను వేగ వంతము చేయండి - కలెక్టరు



**నంద్యాల, అక్టోబరు 21,ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లా చేపట్టిన రీ సర్వే పనులను వేగవంతము చేయాలని జిల్లా కలెక్టరు డాక్టరు మనజీరజిలానీ సామూన్ చెప్పారు. శనివారము కలెక్టరేట్‌లో అన్ని మండలాల తహశీలుదారులతో రీ సర్వే స్పందన గ్రీవెన్సు అర్‌ఓఅర కేసులు ఎపి స్పందన సేవా సర్వీసులు మ్యుటేషన్ సేవలు భూ సేకరణ పరాయికరణ,వ్యవసాయ భూముల కేటాయింపు ఇనామ్ సర్వీసు భూమూలు పౌరసరఫరాలు కోర్టు కేసులు తదితరనిర్దేశిత రెవెన్యు లక్ష్యాల సాదనపై జాయింట్ కలెక్టర్‌టి రాహుల్‌కుమారరెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతము చేయాలని అన్ని మండలాల తహశీలుదారులను అదేశించారు. భూ వివాదాల డిస్ప్యూట్స్‌కు సంబందించి స్పందన కార్యక్రమములో అనేక దరఖాస్తులు వస్తున్న నేపద్యములో సంబందిత తమశీలుదారులు విఅర్‌ఓలు ప్రత్యేక శ్రర్ద తీసుకుని త్వరిత గతిన పరిస్కరించాలని చెప్పారు. అర్ఎఅర్ పెండింగుకేసులు క్షేత్రస్థాయిలోఅనుభవములో ఉన్న కేసులను విశ్లేసించి మండలాల వారీగా వారం రోజుల్లో అదికారులు నిర్దేశించిన రీ సర్వే కార్యక్రమాన్నిప్రత్యేక శ్రర్దతో నిశితంగా పరిశీలించి పూర్తి చేయాలన్నారు.సర్వే బృందాలు గ్రౌండు ట్రూతింగ్ గ్రౌండు వ్యాలిడేషన్ స్టోన్, ప్లాంటేషన్ తదితర ప్రక్రియలను అర్డిఓలు పరిశీలించాలన్నారు. జేసి మాట్లాడుతూ మ్యూటేషన దరఖాసు్తలు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్తున్నాయని పలుమార్లు సూచిం చినప్పటికి సంబందిత తహశీలుదారులు విఅర్‌ఓలు అశ్రర్ద చేస్తు న్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు .పెండింగులో ఉన్న మ్యూటేసన దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ ఎలోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిస్కరించాలన్నారు. జాతీయ రహదారులకు సంబందించి పెండింగులో ఉన్న గ్రామాల అవార్డ్సపాస్ చేసే ప్రక్రియనే వేగవం తము చేయాలని సంబందిత మండల తహశీలుదారులను అదే శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబందిత నిత్యవసర సరుకుల పంపిణీలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన రెవెన్యు అంశాలను కాల పరిమితి లోపు పరిస్కరించేందుకుచిత్తశుద్ధితో అంకితబావముతో పని చేయాలని కోరారు. ఈ సమావేశములో డిఅర్‌ఓ పుల్లయ్య,సంబందిత డివిజన్ మండలాల అర్డిఓలుచతహశీలుదారులు సెక్షన్ సూపడెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## భారతమ్మకు ఘనంగా నివాళులు అర్పించిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



పాడె మోస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

**మిడుతూరు, అక్టోబర్21, ప్రభాతవార్త ;** మండలంలోని నాగలూటి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తమ్మిదల పెద్ద పుల్లారెడ్డి సతీమణి, వైకాపా నాయకులు తమ్మిదల సర్వేశ్వర్‌రెడ్డి, కోడలు గ్రామ సర్పంచ్ తమ్మిదల ఉషారాణి, సింగల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డిల మాతృమూర్తి తమ్మిదల భారతలక్ష్మిదేవమ్మలకు ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డితో పాటు పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. భారతమ్మ శుక్రవారం కన్నుమూశారు. సమాచారం అందుకున్న సిద్ధార్థరెడ్డి విజయవాడ నుంచి నేరుగా నాగలూటి గ్రామానికి చేరుకొని భారతమ్మ పార్థివ దేహాన్ని చూసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలుసుకొని వివరాలను అడిగి తెలుసుకుని ఆమె జ్ఞాపకాలను నెమరువేస్తూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. అక్కడి నుంచి భారతమ్మ పార్థివదేహాన్ని ఏర్పాటు చేసిన పాడెను సిద్ధార్థరెడ్డి తన భుజంపై పెట్టుకొని ముందుకు సాగారు. భారతలక్ష్మి దేవమ్మను కడచూపు చూసి సాగనపండానికి గ్రామస్తులు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, సహచరులు కదిలివచ్చారు. భారతలక్ష్మిదేవమ్మ సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.

## వైసీపీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ



**నంద్యాల క్రైం, అక్టోబరు 21,ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో శనివారం జిల్లా వైసీపీ కార్యాలయ భవన నిర్మాణానికి విద్యుత్, అటవీశాఖ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూమి నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి జిల్లా ఇంచార్జీ మంత్రి అంజాద్‌బాషా,ఆర్థికశాఖ మత్రరి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిశోంరెడ్డి, కాటసాని రామిరెడ్డి, అర్థర్, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జలవనరుల సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఎంపిపి శెట్టి ప్రభాకర్‌లు, మిద్దె శాంతిరాముడు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కోసిగిలోఎంఎల్ఎ పర్యటన..



**కోసిగి, అక్టోబరు 21, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి ఆదివారం కోసిగి మండలంలో పర్యటిస్తున్నట్లు మండల ఇంచార్జ్ మురళీమోహన్‌రెడ్డి శనివారం విలేకర్లకు తెలిపారు.. ముందుగా ఆదివారం ఉదయం 10 గంటలకు మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని అలాగే ఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ప్రారంభిస్తాడని తెలిపారు.. అలాగే దుద్ది గ్రామంలో కూడా నూతనంగా నిర్మించిన సచివాలయంతో పాటు ఆరోగ్య కేంద్రంను ఎంఎల్ఎ ప్రారంభిస్తాడన్నారు..ఇందులో భాగంగా ఆరోగ్య పర్యవేక్షణను పరిశీలించి, పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసి జగనన్న సురక్షలో మంజూరైన ధ్రువ పత్రాలను లబ్దిదారులకు అందించడం జరుగుతుందని మురళీమోహన్‌రెడ్డి వివరించారు..

## ఫ్రూట్ మార్కెట్ అగ్నిప్రమాద బాధితులకు చెక్కులు పంపిణి



**నంద్యాల క్రైం, అక్టోబరు 21: ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం గాంధీ చౌక్ ఫ్రూట్ మార్కెట్ నందు ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన 14 మంది బాధిత వ్యాపారులకు శనివారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రూ.23.45 లక్షల చెక్కులను అందజేశారు. వీరితో పాటు నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, ఎమ్మెల్యే రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ ప్రభుత్వ సలహదారు హాబిబుల్లా జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్, ఎస్పీ రఘువీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, విజిటబుల్ అండ్ ఫ్రూట్ మార్కెట్ అసోసియేషన్ కలాం సభ్యులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మంత్రి బుగ్గనకు, ఎమ్మెల్యేలకు, ఎంపీకి బాధితులు ధన్యవాదాలు తెలిపారు. నంద్యాల ఫ్రూట్ మార్కెట్ నందు జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసి కొంతమేరకు నష్టపరిహారాన్ని అందించడం జరిగిందని మంత్రి బుగ్గన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శెట్టి ప్రభాకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పురుశోత్తమ్‌రెడ్డి పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా బన్ని ఉత్సవాలు జరుపుకుందాం..

:- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడండి
:- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్



**ఆలూరు, అక్టోబరు 21,ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి దసరా బన్ని ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్,పత్తికొండ ఆర్‌డిఓ మోహన్‌దాసు,డిఎస్పీ శ్రీనివాసరెడ్డిలు అన్నారు. శనివారం ఆలూరులోని ఎంపిడిఓ కార్యాలయం నందు దేవరగట్టు బన్ని ఉత్సవాలపై అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సృజన ఆదేశాల మేరకు ఈనెల 24న జరిగే బన్ని ఉత్సవాలకు పెద్దసంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులు లైట్లు,జనరేటర్‌లు ఏర్పాటు చేస్తున్నామని ఈ దేవరగట్టు ప్రాంతమంతా విద్యుత్ కాంతితో విరజిల్లుతూ ఉండేలా చూడాలన్నారు. తాగునీరు,ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ రఘువీరారెడ్డికి ఆదేశించారు. ఈ బన్ని ఉత్సవాల్లో అక్రమ మద్యంను పూర్తిగా అరికట్టాలని సెబ్ అధికారులను ఆదేశించారు. భక్తులు ఎవ్వరు కూడా రింగుకర్రలు తీసుకురాకుండ సాంప్రదాయబద్ధంగా బన్ని ఉత్సవాలు జరుపుకోవడానికి ఇప్పటికే దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల్లో పోలీసులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దేవరగట్టులో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టివారిని గుర్తించేందుకు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులు కూడా పోలీస్ సిబ్బంది,అన్ని శాఖల అధికారులకు తమ సహాయ,సహకారాలు అందించి బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కోరారు. వచ్చిన భక్తాదులకు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇబ్బందులు తలెత్తకుండ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం దేవరగట్టులోని శ్రీ మాలమల్లేశ్వర స్వామిని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్,సిఐ వెంకటేశ్వర్లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గిరిపైన,సింహాసన కట్టవద్ద పరిసర ప్రాంతాలను ఆలయ నిర్వాహకులతో కలిసి పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపిడిఓ అల్లాబకాష్,హొళగుంద ఎస్ఐ శ్రీనివాసులు,తహశీల్దార్ హుసేన్‌సాబ్,ఆర్ఐ దినోజ్ రాజశేకరన్,హాలహర్వి తహశీల్దార్ మల్లికార్జునస్వామి, నెరణికి కమిటీ నిర్వాహకులు వీరనాగప్ప,రామునాయక్, రవిస్వామి,నాయక్,విద్యుత్ ఈఈ సుధాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- పండుగపూట విషాదఛాయలు







**బేతంచెర్ల, అక్టోబర్21,ప్రభాతవార్త:** బేతంచెర్ల నుండి బనగానపల్లె వెళ్లు రహదారిలోని గులాయిల మలుపుల వద్ద అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడడంతో ఇద్దరు లోడింగ్ కార్మికులు అక్కడిక్కడే మృతి చెందారు.మరో ముగ్గురు తీవ్ర గాయాలకు గురయ్యారు.ఎస్ఐ శివశంకర్‌నాయక్ తెలిపిన వివరాల మేరకు బలపాలపల్లె గ్రామానికి చెందిన ఏపీ29టీక్యూ 5378 నంబర్ గల ట్రాక్టర్ నాపరాయి లోడ్ కోసం బనగానపల్లె వైపు వెలుతుండగా బలపాలపల్లెకు చెందిన హరీష్,చిన్నసిద్దయ్య, బేతంచెర్ల సంజీవనగర్‌కు చెందిన దూదేకుల దస్తగిరి,రామలక్ష్మమ్మ,లక్ష్మిదేవి,డ్రైవర్ హుస్సేన్‌బాషాలు బయలుదేరి వెళ్లారు.గులాయిల మొదటి మలుపు వద్ద బనగానపల్లె వైపు నుండి ఆర్టీసీ బస్సు ఎదురుగా రావడంతో తప్పించేందుకు ట్రాక్టర్ డ్రైవర్ యత్నించడంలో ట్రాక్టర్ అదుపుతప్పి చివరి మలుపు వద్దకు తిరిగిపడింది.దీంతో లోడింగ్ కార్మికులైన దూదేకుల దస్తగిరి(38),మంత్రి హరీష్(28)లు అక్కడికక్కడే మృతి చెందారు.లక్ష్మిదేవికి రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలు కాగా రామలక్ష్మమ్మ,సిద్దయ్యలు గాయాలకు గురయ్యారు.డ్రైవర్ హుస్సేన్ బాషా సంఘటన స్థలం నుండి పారిపోయినట్లు తెలిపారు.బాధితులను చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రత్యక్ష సాక్షి చిన్నసిద్దయ్య ఫిర్యాదుతో కేసు నమోదుచేసి మృతదేహాను పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ శివశంకర్‌నాయక్ తెలిపారు.మృతుడు దస్తగిరికి భార్య వనూ న్రరుబీతోపాటు ఇద్దరు కుమారులు ఉన్నారు.హరీష్‌కు భార్య లక్ష్మిదేవి,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.అత్యంత ప్రాధాన్యత కలిగిన విజయదశమి పండుగ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకోవడం సంజీవనగర్‌తోపాటు బలపాలపల్లెలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# దుర్గమ్మకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



**చాగలమర్రి, అక్టోబర్21,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని చెన్నకేశవ ఆలయం,అమ్మవారిశాలలో వాసవి కన్యకాపరమేశ్వరిదేవిలకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల్లో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులు,కార్యకర్తలు ఘనంగా సా ్వగతం పలికి మేళతాళాలతో,మంగళవాయిద్యాలతో ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆయన స్థానిక పాతబస్టాండ్‌లో ఉన్న చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్థానిక మెయిన్‌బజారులోని అమ్మవారిశాలలో వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణబాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఇలాంటి పండుగల వల్ల ప్రజల్లో ఐక్యత ఏర్పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,వైసీపీ నాయకులు గణేష్‌రెడ్డి,వెంకటరమణ,ఆర్ఎస్ఎస్ రమణ,పెద్దరాముడు,స్వామిరెడ్డి,నాగేంద్రకుమార్,సుబ్రహ్మణ్యం,ఐడియా బాబు,కృష్ణం శివప్రసాద్,మల్లికార్జున,నవత ప్రసాద్,నరసింహ,సునీల్,ఆదవేణి రవి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థాం ఒకశాతం నిధులను తిరుపతికి కేటాయించడాన్ని తిరస్కరించిన రాష్ట్ర ప్రభుత్వం

-ఇది విశ్వహిందూ పరిషత్ విజయం



ర్యాలి నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్

**కర్నూలు విద్య, అక్టోబరు 21,ప్రభాతవార్త:** ఏడుకొండల వాడా వెంకటరమణ గోవిందా గోవిందా అంటూ వందలాది మంది హిందూ బంధువులు కథం తొక్కారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సర్వసభ్య సమావేశంలో తిరుపతి నగర అభివృద్ధి కోసం తిరుమల తిరుపతి సం.ఆదాయంలో 1 శాతం నిధులను కేటాయిస్తు చేసిన తీర్మాణాన్ని యావత్ హిందూ సమాజం తీవ్రంగా వ్యతిరేకించింది. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలో్ల విలేఖరుల సమావేశం నిర్వహించారు. అయినా కూడ పాలక మండలి స ్పందించలేదు కర్నూలు కూడ అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణలు విలేఖరుల సమావేశంలో ఈవిషయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈరోజు రాష్ట్రవా ్యప్తంగా రెవిన్యూ జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన తెలియజేయాలని నిర్ణయించింది. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి నిర్ణయాన్ని నిర్ద్వదంగా తిరస్కరించడం హిందూ సమాజ విజయంగా అభివర్ణించారు. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సిన నిరసన ధర్నా కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగింది. కర్నూలు జిల్లాలో మాత్రం ఉదయం 11.30 కెసికెనాల్ ప్రక్కన గల శ్రీవినాయకమందిరం వినాయక ఘాట్ నుండి కర్నూలు, అదోని డివిజన్లలోని అన్ని మండల కేంద్రాల నుండి గ్రామాల నుంచి వచ్చిన వందలాది మంది కార్యకర్తలు పాల్గొనగా జరిగిన నిరసన ధర్నాలో రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిన సదరు తీర్మాణాన్ని భర్తరఫ్ చేయడాన్ని హిందూసమాజ విజయంగా అభివర్ణించారు.

## ఏపీఎంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు

**బేతంచెర్ల, అక్టోబర్21,ప్రభాతవార్త:** బేతంచెర్ల వెలుగు ఏపీఎంగా నంద్యాల జిల్లా ఏపీఎం చేయూత,డీపీఎంయుగా విధులు నిర్వహి స్తున్న ఏ.శ్రీనివాసులు ఇన్‌చార్జ్ ఏపీఎంగా శనివారం బాధ్యతలు చేపట్టారు.వనిత మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సి.లక్ష్మి దేవి,కోశాధికారి కన్యాకుమారి,సెక్రటరీ మాబున్నీలతోపాటు వెలుగు సీసీలు సూరిబాబు,రామకృష్ణ,వెంకటేశ్వర్లు,మహేశ్వరి, రాజశేఖర్, అకౌంటెంట్ నాగరాజులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువలు,పూలమాలలతో ఏపీఎంను సత్కరించారు.

## దుర్గామాత అలంకరణలో కన్యకా పరమేశ్వరి



**పత్తికొండ, అక్టోబరు 21,ప్రభాతవార్త :** పట్టణంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు దసరా మహోత్సవాల సందర్భంగా ఏడవరోజు శనివారం కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ దుర్గా మాత అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్‌బాబు ఆద్వర్యంలో అమ్మవారికి అభిషేకం,కుంకు మార్చన, ఆకుపూజ,మహామంగళారతి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ పూజల్లో మహిళలు,భక్తులు పాల్గొన్నారు. **మిరియాల బద్రినారాయణకు ఘన స్వాగతం :-** ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు మిరియాల బద్రినారాయణకు పత్తికొండ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు. కర్నూలు జిల్లా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మిరియాల బద్రినారాయణకు పత్తికొండ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈర్లదిన్నె రమేష్‌బాబు దసరా ఉత్సవాల సందర్భంగా కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దుర్గామాత అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకోవడానికి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ కుటుంబానికి రూ.22వేలు ఆర్థిక సహాయం



**బేతంచెర్ల, అక్టోబర్21,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ బుక్కాపురానికి చెందిన వీఆర్ఏ తలారి లక్ష్మిదేవి(48) అనారోగ్యంతో మృతి చెందగా నంద్యాల వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు నందిపల్లె నాగేష్,వీఆర్వో కైలాస్ చంద్రలు ఆమె భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించి ఆమె కుటుంబానికి రూ.22వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు.వారితోపాటు వీఆర్ఏల మండల అధ్యక్షులు ఎస్‌కే బాషా, మునెమ్మ,బాలయ్య,మద్దిలేటి,మంజునాథ్,యల్లయ్య తదితరులు ఉన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మదేవి అలంకరణలో శ్రీ పెద్దమ్మ తల్లి



**బనగానపల్లెరూరల్, అక్టోబర్21,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏడవ రోజు శ్రీ బంగారు మైసమ్మదేవి అలంకరణలో భక్తులకు దర ్శనమిచ్చారు.ఈ మేరకు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రదోషకాల పూజల అనంతరం పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలను శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలను తిలకించేందుకు టంగుటూరు,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తరించారు. అనంతరం ఆలయం తరుపున అక్కడ ఉన్న భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అదే విధంగా వారికి అన్నదాన వితరణ గావించారు. ఉమామహేశ్వరరెడ్డి, రామగంగిరెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరికి సంఘీభావం తెలిపిన మండల టిడిపి యువ నాయకుడు



**హొళగుంద, అక్టోబరు 21,ప్రభాతవార్త :** హొళగుంద మండల టిడిపి యువ నాయకుడు మంజునాథ్‌గౌడ్ రాజమండ్రిలోని వారి క్యాంప్ గెస్ట్ హౌస్‌లో శనివారం నారా భువనేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి సంఘీభావం తెలిపి అనంతరం శాలువా,పూలమాలతో సన్మానించి శ్రీ భక్త కనకదాసు చిత్రపటం అందచేశారు. ఈ సందర్బంగా మంజునాథ్‌గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడుని రాజమండ్రి కారాగారంలో పెట్టి నేటికి 42రోజులు గడుస్తున్నా ఈ సైకో జగన్‌రెడ్డికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. అసలే మా పెద్దాయన అనారోగ్యంతో డిహైడ్రేషన్ వచ్చి 5కేజీల బరువు తగ్గడంతో మానసికంగా కుమిలిపోతుంటారని కూడా కనికరం లేకుండ ఇంకా వాయిదాలు పెంచుకుంటూపోవడం సరికాదని మండిపడ్డారు. ముఖ్యంగా ఆలూరు తాలుకలో కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు రోజు నిరాహార దీక్షలు,ధర్నాలు, మోతమోగిద్దాం,న్యాయానికి సంకెళ్లా అని వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్పందించిన భువనేశ్వరి మీలాంటి యువ నాయకులు ఉన్నంతవరకు మాకు ధైర్యం చెబుతుంటే చాలు నాకు అసలు భయమే లేదని ఎందుకంటే చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయలేదని రాష్ట్ర ప్రజలతో పాటు నేను కూడా నమ్ముతున్నానని అందుకే నిజం గెలవాలి అనే పేరుతో మళ్లీ ప్రజల్లోకి వస్తున్నానని తెలిపారు.

## సమస్యల నిలయంగా మారిన మండగిరి పంచాయతీ

:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్, అక్టోబరు 21,ప్రభాతవార్త :** ఆదోని మండలంలోని మండగిరి పంచాయతీ సమస్యలకు నిలయంగా మారిందని టిడిపి మాజీ ఇంచార్జ గుడిసె కృష్ణమ్మ అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండగిరి గ్రామ పంచాయతీ నందు పర్యటించి వార్డులో సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వారానికి ఒకరోజు నీరు వదులుతున్నారని కానీ ప్రజలు వారానికి రెండుసార్లు కావాలని అడుగుతున్నారన్నారు. కొన్ని చోట్ల డ్రైనేజీలు సరిగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పైన పేర్కొన్న సమస్యలన్నీ తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర బిసి సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపిపి మురళీ,పట్టణ ముస్లిం మైనార్టీ నాయకులు సాదిక్‌వలి,బాబురావు,రెడ్డి రవి,శాంతరాజ్, చిరంజీవి,భారత్ వీరేష్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.